డిగ్రీ కళాశాలలో సిబిజెడ్ గ్రూపు అందుబాటులోకి తేవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర కుమార్

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలగించిన బీ.ఎస్సీ (సి,బి,జెడ్) గ్రూప్‌ని విద్యార్థులకు అందుబాటు తీసుకురావాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించి ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఐదు రోడ్ల జంక్షన్ వద్ద నుంచి ఆర్డీఓ ఆఫీస్ వద్ద వరకు ర్యాలీ నిర్వహించి ఏవోకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్య విధానంలో భాగంగా ఈ సంవత్సరం నాలుగు సంవత్సరాల విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎస్సి (సి.బి.జెడ్) గ్రూప్‌ని తొలగించారని, దీనివల్ల ఇంటర్మీడియట్లో బైపిసి బ్యాగ్రౌండ్ ఉన్న మధ్య తరగతి విద్యార్థులు ఎక్కడ చదువుతారని ప్రశ్నించారు. తక్షణమే ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని, నర్సీపట్నం ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో ఇటువంటి ప్రభుత్వ నిబంధన పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ అదనంగా పాఠ్యపుస్తకాల పేరుతో 5000 నుంచి 10000 వరకు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు జి.రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సతీష్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.దొర, విద్యార్థి నాయకులు పవన్, అరుణ్, శిరీష, దివ్య పాల్గొన్నారు.

మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడమే జగనన్న లక్ష్యం

వైసీపీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలోని ప్రతి మహిళను వ్యాపారవేత్తగా చేయడమే జగనన్న లక్ష్యమని ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ, మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని స్వయం సహాయక సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్ట్ స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ నవరత్నాలను ఎన్నికల మేనిఫెస్టో పెట్టి వాటిని నూరు శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నని కొనియాడారు. స్వర్గీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి మహిళను లక్షాధికారి చేయాలనే సంకల్పిస్తే ఆయన తనయుడు లక్షాధికారి కాదు వ్యాపారవేత్తలుగా చేస్తున్నారని పేర్కొన్నారు. 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు మహిళలకు వైయస్సార్ చేయూత ద్వారా ఐదేళ్లలో 75 వేలు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రోత్సహించడమే కాకుండా వారు తయారు చేసిన ఉత్పత్తులను అమ్ముకునేందుకు మెప్మా ఆధ్వర్యంలో జగనన్న మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేసి అమ్మకాలు చేస్తున్నారని అన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ పేదరికం అనే చీకటిని తొలగించి ప్రతి మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావడమే జగనన్న లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తూర్పు నియోజకవర్గం అక్కరమాని విజయనిర్మల, మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపునాయుడు, సభ అధ్యక్షులు, వైయస్సార్ పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాలు శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన మనీషా

విశాలాంధ్ర-యలమంచిలి: మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామానికి చెందిన కాండ్రకోట మనీషా అనే విద్యార్థిని ట్రిపుల్ ఐటీకి ఎంపికయింది. ఏటికొప్పాక గ్రామంలో గల సాధన ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదవ తరగతి చదివిన మనీషా గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి చక్కని ప్రతిభ చాటింది. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని మనీషాను పాఠశాల ప్రధాన అధికారి అన్నం గోవిందరావు, హెడ్మాస్టర్ అవ్వారి తాతారావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, పాఠశాల ఎ.ఓ. రామకృష్ణ, గణిత ఉపాధ్యాయులు చిన్నా మాస్టారు, విద్యార్థిని తల్లిదండ్రులు వెంకటరావు, దేవి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

శాకంబరీ దేవిగా వాసవి మాత

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం జంపెన గ్రామంలో వేంచేసియున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆషాడ బహుళ ద్వాదశి పురస్కరించుకొని శుక్రవారం శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలు పళ్ళు ఆకుకూరలతో అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు.

జగనన్న సురక్షతో ప్రజలకు లబ్ధి

విశాలాంధ్ర - కె.కోటపాడు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో లబ్ధి కలుగుతుందని జెడ్పీటీసీ ఈర్లే అనురాధ అన్నారు. శుక్రవారం మర్రివలస కొరువాడ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యలు అప్పటికప్పుడు పరిష్కరించే కార్యక్రమమే ఈ సురక్ష అని అన్నారు. మండల కేంద్రాలకు వెళ్లే పని లేకుండా ఇంటి వద్దకే నేరుగా 11 రకాల ధ్రువపత్రాలను అధికారులందిస్తున్నారని అన్నారు. మర్రి వలసలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, కొరువాడలో జరిగే కార్యక్రమానికి ఎంపీడీవో శశిదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఉక్కుపాదంతో అణచివేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి మత్తు పదార్థాల నివారణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు ఇతర శాఖల అధికారుల సహకారంతో తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ శాఖల వారు అవసరమైన సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. అదేవిధంగా ప్రజలకు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే నష్టాలు దుష్ఫలితాలు అనారోగ్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు కళాశాలలో కూడా ఈ అవగాహన నిర్వహించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి తదితరాలు రవాణా కాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర తీర ప్రాంతం నుండి కూడా ఎటువంటి మత్తు పదార్థాలు రవాణా కాకుండా పోలీసు కోస్ట్ గార్డ్ వారి సహాయంతో కట్టడి చేయాలన్నారు. పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 100 కేసుల్లో 418 నిందితులను గుర్తించగా వారిలో 280 మందిని అరెస్టు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు విజయ భాస్కర్, అభిరాగ్ సింగ్ రాణా, అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ. హేమంత్, వ్యవసాయ శాఖ జెడి మోహన్‌రావు, డిఆర్‌డిఏ పిడి డైజీ, ఆర్టీసీ డిఎం పద్మావతి, డీఈవో వెంకట లక్ష్మమ్మ, అనకాపల్లి, పరవాడ డిఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రమేష్

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి పోలీస్ స్టేషన్ శాంతిభద్రతలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా డి.రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సర కాలం నుండి సీఐగా పనిచేస్తున్న కె. లక్ష్మణమూర్తిని విఆర్‌కు పంపారు. ఆ స్థానంలో విశాఖ ఉత్తరం నేర పరిశోధన విభాగంలో సీఐగా పనిచేస్తున్న రమేష్‌ను భీమిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. రమేష్ 2005 సంవత్సరంలో భీమిలి పోలీస్ స్టేషన్లో ట్రైయినీ పిఎస్‌ఐగా ఇక్కడ పని చేశారు. ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీ పడనని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డు శ్రీహరిపురం నందు విశాఖ పశ్చిమ ఇంచార్జి ఎంఎస్ఎంఇడిసి చైర్మన్ ఆడారి ఆనందకుమార్ సహకారంతో జిజివి నిధులు సుమారు 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లావణ్య మాట్లాడుతూ అభివృద్ధికి సహాయ సహకారం అందిస్తున్న ఆనందకుమార్‌కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, రాంబాబు, తాడి సత్యనారాయణ, ఎదురు రాజు, కుమారి, కనకమహాలక్ష్మి, ఓదూరి లక్ష్మి, కన్నబాబు, రాజు, కనక, వేణు గోపాల్ రెడ్డి, అప్పలస్వామి, ఎదురు రాజు, శ్రీరామ్ మూర్తి, చంద్రరావు, పెద్దాడ అప్పలరాజు రాజు, జి.సత్యనారాయణ, అప్పల రెడ్డి, రామకృష్ణ, సత్యవతి, రామారావు, గోవిందా, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

పాల్మాన్‌పేటలో గడప-గడపకు...

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పాల్మాన్‌పేట గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, దేవవరపు సూర్యచక్రం, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, జగతా శ్రీను, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కోడా కోటేశ్వరరావు, దేవవరపు రాజేష్‌ఖన్నా, ధనిశెట్టి మహేష్, ఎం.అశోక చక్రవర్తి, గరికిన రమణ, మహంకాళమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిప్సా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - గాజువాక సిటీ: గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిప్సా అధ్యక్షుడు పాలవలస భాస్కరరావు అధ్యక్షతన సుందరయ్య కాలనీ శ్వేత శ్రీ స్కూల్లో శుక్రువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిద అంశాలపై చర్చించి ఈ విద్యా సంవత్సరంలో జిప్సా ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కొత్త పుస్తకాల ఇండెంట్, యుడెస్ ప్లస్ త్వరగా పూర్తి చేయడం, ఈ నెలాఖరులో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు నూతన పాఠ్యాంశాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం తదితరాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్, సభ్యులు మురళి, నాయుడు, సత్యన్నారాయ రవికుమార్, షణ్ముఖరావు, రంగనాథ్, శోభారాణి పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా 2500 సైకిళ్లు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మహిళలు విద్యాధికులు అయితేనే సమాజం బాగుంటుందన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం అనేక కార్యక్రమాలను రూపకల్పన చేస్తోంది. అలాగే స్కూళ్లకు వెళ్లే ఆడపిల్లలకు పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోంది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరో అడుగు ముందుకు వేసి ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆడపిల్లలకు సైకిళ్లు అందజేయాలని సంకల్పించారు. అమర్నాథ్ తన ఆలోచనలను అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధుల ముందు ఉంచారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు సైకిళ్ళు అందజేస్తే బాగుంటుందని చెప్పిన వెంటనే సుమారు 2500 సైకిళ్లను 'అరబిందో' సిద్ధం చేసింది. అత్యంత నాణ్యమైన, సురక్షితమైన సైకిళ్లను తయారుచేసి స్థానిక జీవీఎంసీ హైస్కూల్లో ఉంచారు. ఈ సైకిళ్లను మంత్రి అమర్నాథ్ శుక్రవారం పరిశీలించారు. సైకిళ్ల నాణ్యత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే అనకాపల్లి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు వీటిని అందజేయనున్నామని అమర్నాథ్ తెలియజేశారు.

పంచకర్ల రాజీనామా తొందర పాటు చర్య

వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పంచకర్ల రమేష్ బాబు రాజీనామా తొందరపాటు చర్య అని టీటీడీ చైర్మన్, ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం గురడం కళాక్షేత్రం వద్ద మెప్మా బజార్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ సమస్యలు ఉంటే తనతో చర్చించాలని, సీఎంకు తెలియజేయాలని చెప్పకుండా పరిష్కారం కాలేదంటూ రాజీనామా చేయడం తొందరపాటేన్నారు. ఏ విషయమైనా నాతో చర్చించుకుంటే బాగుండేదని, రమేష్ బాబు మంచి నాయకుడని, ఆలోచన చేయకుండా రాజీనామా చేయడం కరెక్ట్ కాదన్నారు. పార్టీల్లో ఆవిర్భావం నుండి చాలా మంది ఉన్నారని, సీఎంని కలవాలి అన్నప్పుడు తనతో మాట్లాడితే తప్పకుండా చర్చించేవాళ్ళం అన్నారు.

కొనసాగుతున్న ఎం.వి.ఆర్ ఉచిత తీర్థయాత్రలు

విశాలాంధ్ర - అనకాపల్లి: ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. స్థానిక నర్సిం గరావుపేట ఎంవీఆర్ కార్యాలయం వద్ద నుండి శుక్రవారం ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ పచ్చ జెండా ఊపగా యాత్ర బస్సులు కోటపాడు మండలం సింగంధ్ర పాలెం గ్రామపంచాయతీ నందు బయలుదేరి సింహాచలం, అన్నవరం, కనకమాలక్ష్మి ఆలయ దర్శనములకు భక్తులతో బయలు దేరాయి. ఈ యాత్రలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సదుపాయం, రాత్రికి అల్పాహారం అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఇంటివద్దకే ధృవపత్రాలు అందజేస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు కోరారు. మండలంలోని పెంటకోట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 134 కుల ధృవపత్రాలు, 136 ఆదాయ, కౌలు రైతు కార్డులు 26 తదితరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి, ఉపసర్పంచ్ చిక్కాల సూర్యనారాయణ, గెద్దమూరి శ్రీనివాసరావు, ఎంపీడీఓ సాంబశివరావు, ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డి వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోర్ట్, డాక్ కార్మికుల వేతన సవరణ చర్చలు

విశాలాంధ్ర - విశాఖ : పోర్ట్ అండ్ డాక్ కార్మికుల వేతన సవరణ చర్చలు ఈ నెల 15 వ తేదీన నోవోటెల్ హోటల్‌లో జరగనున్నాయని విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి బి సిహెచ్ మసేన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోర్టు అండ్ డాక్ కార్మికుల వేతన సవరణ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరగాలని తెలిపారు. యాజమాన్యాలతో ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ చర్చలు జరిపి కార్మికుల వేతన సవరణపై ఒక అంగీకారానికి రావాల్సి ఉన్నా గత సమావేశంలో ఎలాంటి పురోగతి కనబడడం లేదని అన్నారు. ఈ కమిటీలో పోర్ట్ అండ్ డాక్ కార్మికుల ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. గతంలో వేతన సవరణ చర్చలు ఢిల్లీ, బొంబాయిలలో మూడు పర్యాయాలు జరిగాయని తెలిపారు. కానీ యాజమాన్యాలతో వేతన సవరణ అంశంపై ఎలాంటి పురోగతి లేదని అన్నారు. ఈ సారి నాలుగో విడత సమావేశం విశాఖలో జరుగుతున్న తరుణంలో వేతన సవరణపై తుది నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇతర ప్రతినిధులు ఆవైపుగా చర్యలు చేపట్టాలని మసేన్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రొడక్టివిటీ లింక్డ్ రివార్డ్ (బోనస్) గత రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉందని, ఈ అంశంపై సమావేశంలో మొదటి అంశంగా ప్రస్తావన తీసుకొచ్చి ఒక నిర్ధారణకు రానున్నట్లు తెలిపారు.

పరిశ్రమలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పించాలి

ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రంలో కొత్తగా నెలకొల్పుతున్న ప్రభుత్వ, ప్రైవేటు సహా అన్ని పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు తప్పకుండా స్థానికులకే కేటాయించాలని, వలసలు ఆపాలంటే ఇదే సరైన పరిష్కారమని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు పేర్కొన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిశ్రమలు సజావుగా నడవాలంటే స్థానికుల మద్దతు చాలా అవసరమని చెప్పారు. ఉభయ గోదా వరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు నుంచి యువకులు విదేశాల్లో స్థిరపడడానికి వెళుతుంటే ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని వెల్లడించారు. స్థానికంగా లభిస్తున్న ఉద్యోగాలను ఇతర ప్రాంతాల వారు ఎగరేసుకుపోతుంటే దిక్కుతోచని స్థితిలో స్థానికులు బేల చూపులు చూస్తున్నారన్నారు. చాలామంది యువకులు చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం ఎదురు చూస్తూ జీవితాలు గడిపేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 డి చేర్చి ప్రాంతీయ, మండలాలలో ఉద్యోగాల్లో స్థానికులకు వెసులుబాటు కల్పించారని, రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా ఈ నిబంధనను కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర హోం మంత్రిత్వ శాఖను సంప్రదించి జీవో ఎం ఎస్ నెంబర్ 128 ను విడుదల చేసి స్థానికులకు అవకాశాలు కల్పించారన్నారు. ఏపీలో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి హామీ అమలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మూల వెంకటరావు తెలిపారు.

నడకతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: నడకతోనే ఆరోగ్యం అని 78వ కార్పొరేటర్ బి.గంగారామ్ అన్నారు. అగనంపూడి చెక్ పోస్ట్ దగ్గర ఉన్న వాకింగ్ గ్రౌండ్లో వాకర్స్‌తో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వాకర్స్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ బి.గంగారామ్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ గ్రౌండ్‌కి కావలసిన మౌలిక వసతులైన లైటింగ్, మిగతా సౌకర్యాలు కూడా స్టీల్ సీఎండీకి త్వరలో ఉత్తరం రాస్తానని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ అధ్యక్షులు దాసు అగనంపూడి, సీఐటీయూ ఇన్‌చార్జి పి.నీలకంఠం, శశిరెడ్డి సత్యనారాయణ, పట్టా రమేష్, అప్పలరాజు, అగనంపూడి వాకింగ్ క్లబ్ అధ్యక్షులు రావు, మడగల నర్సింగ్‌రావు, దొడ్డు దేవుడు, పూర్ణ, కోటి, చట్టి నర్సింగ్‌రావు, దయాకర్, సింహాద్రి, అంజి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

సురక్షతో ప్రజలకు సుభిక్షం

విశాలాంధ్ర - ఆనందపురం: సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లను అందించడమే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేకతని భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో శుక్రవారం ముందుగా గొట్టుపల్లి సచివాలయ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎంఎన్‌జీఈఆర్ఎస్ ద్వారా 40 లక్షలు రూపాయలు నిధులతో సచివాలయం ప్రారంభించామని, పంచాయతీలో 330 మందికి సర్టిఫికెట్లు అందించామని ఇప్పటి వరకు సంక్షేమ పథకాల ద్వారా 16 కోట్ల 90 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. అనంతరం చందక పంచాయతీ సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సురక్ష అధికారి సత్య పద్మ, ఎంపీడీవో అడప లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను, బొట్ట రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కోరాడ ముసలనాయుడు, భీమిలి యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్, స్థానిక సర్పంచులు గంటా జగదీశ్వరరావు, బంక శీను, ఎంపీటీసీ అప్పలనాయుడు, కాకర రమణ, పిన్నింటి వెంకటరమణ, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

'గొన్నా'లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

విశాలాంధ్ర - పరవాడ: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఉన్నపుడు ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారని జీవీఎంసీ సహాయ వైద్యాధికారి కిరణ్ కుమార్ అన్నారు. 85వ వార్డు పరిధి గొన్నవానిపాలెం గొన్న కళాశాలలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల వంటివి వేయకూడదన్నారు. పరిశుభ్రతతో అంటు వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. పరిశుభ్రత, అభివృద్ధిలో జీవీఎంసీని అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ గొన్న హేమ్‌చంద్‌నాయుడు, ప్రిన్సిపల్ పీఎస్ఎన్ మూర్తి జోన్-6 శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు రామారావు, సీతారాం, వార్డు సెక్రటరీ, సిబ్బంది, కళాశాల అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సురక్ష ఓ మైలు రాయి

విశాలాంధ్ర - తగరపువలస: జగనన్న పాలనలో సురక్ష కార్యక్రమం ఓ మైలు రాయి అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం సింగనబంద పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందించడం కోసం దృఢ సంకల్పంతో చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ప్రజాదరణ పొందుతు ఒదన్నారు. ఈ నాలుగేళ్ళలో వైసిపి ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందిస్తోందన్నారు. సింగనబందలో 66 మంది లబ్ధిదారులకు అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా ధృవ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, విశాఖ జిల్లా పశు గణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పుడు, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అప్పన్నస్వామి వెళ్ళొస్తాను... దాసుడు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఒడిస్సా 4వ తరం భక్తుడు లక్ష్మీకాంత్ దాసోనాయక్(దాసుడు బాబు) తన బృందంతో స్వగ్రామం పట్టుపురం శుక్రవారం తిరుగు పయనమయ్యారు. ముందుగా స్వామివారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తీర్థప్రసాదాలు తీసుకున్న అనంతరం ఆలయ ఉద్యోగులకు, తదితర సిబ్బందికి ఎప్పటి విధంగానే వస్త్రాలు అందజేశారు. రోజు వేల రూపాయిలు ఖర్చు చేస్తున్నా సింహాద్రినాదునికి అలంకరణ అంతంత మాత్రంగానే జరుగుతోంది అనటంలో వాస్తవం లేకపోలేదు. కోట్ల రూపాయిలు ఆదాయం కలిగిన స్వామివారికి తక్కువ పుష్పాలు కలిగిన దండలతో, గజమాలతో అలంకరించి తుతూ మంత్రంగా కాలం వెళ్ళ బుచ్చుతున్నారని భక్తులతో పాటు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. అయితే స్వామివారి పుష్పాలంకారం విషయంలో పలుమార్లు ఆలయ అధికారులకు కార్యనిర్వాహణాధికారి ఎన్నోసార్లు నిత్యం స్వామివారికి పుష్పాలంకారం, దండలు వేయాలని అక్షింతలు వేయటం జరుగుతోంది. అయినా అధికారుల తీరు మారదాయే అని కొంతమంది ఉద్యోగులు అంటున్నారు.

జిల్లాలో 6,704 ధ్రువ పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం లో 6,704 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 మండలాల పరిధిలోని 22 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించామన్నారు. 18,854 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 19,922 వినతులు రాగా, 21,190 టోకెన్లు నమోదు చేయడం జరిగిందన్నారు. 16,641 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 6,704 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని అన్నారు.

CHANGE OF NAME

I, Polipilli Madhava Raju, Plot No.31, Door No.55-43-24, Doctors colony, 1st Lane, Seetha mmadhara, visakhapatnam. changed my name to Sripathi Madhava Raju Dated 14-7-2023 before Notary Smt. Hema Latha.

IN THE HONOURABLE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE AT ANAKAPALLE
G.O.P.11 of 2023

Between:-
Dasari Satyanarayana ...... Petitioner
And:-
Nill .... Respondent

Public Notice

It is here by informed to all the general public that the Petitioner Dasari Satyanarayana has filed the above Guardian Petition seeking for his appointment as Guardian of the wards Dasari Varun Tej, aged 9 years, & Dasari Sharan Teja, aged 7 years, and for the custody of wards. Hence it is here by informed to all the general public that anyone having any objection for his appointment as such, they are here by directed to appear either personally or through their counsel be fore the above court, on are before 10.30 A.M. on dt.31-07-2023, and if you fail to appear on the day and time mentioned above, the matter will be proceeded as if there are no objections.

Anakapalle, Dt.13-7-2023

P.A.Narasimham,
Advocates, Anakapalle,
Cell: 9440025466

పారిశుధ్యాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం

పట్టించుకోని కార్పొరేటర్లు: జనసేన ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి జీవీఎంసీ వార్డుల పరిధిలో పారిశుధ్యంపై వైసీపీ ప్రభుత్వం కనీసం శ్రద్ధ చూపించడం లేదని జనసేన నాయకులు ఆరోపించారు. ఎక్కడికి అక్కడ వీధులలో ఏర్పాటు చేసిన చెత్త తొట్టెలు ధ్వంసమై చెత్త మొత్తం రోడ్లపైన ఉంటున్న పరిస్థితి ఉందన్నారు. కుక్కలు చెత్త తొట్టెలో ఉన్న చెత్తను బయటకి లాగి చిందర వందర చేస్తున్నాయని అన్నారు. 80,81 వార్డుల పరిధిలో జనసేన నాయకులు మళ్ల శ్రీను, పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి దూలం గోపి కలిసి పరిశీలించారు. జీవీఎంసీలో అనకాపల్లి మున్సిపాలిటీని విలీనం చేసిన తర్వాత ఏర్పాటు చేసిన చెత్త తొట్టెలే ఇప్పటివరకు ఉన్నాయని, ఇప్పటికి అవి తుప్పు పట్టి పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడి పూర్తిగా ధ్వంసమైనా పట్టించుకున్న నాదుడు లేడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అనకాపల్లిని సుందర నగరంగా చేస్తానన్న మంత్రి అమర్ దుర్గంధం పాలు చేశారు అన్నారు. కనీసం కార్పొరేషన్ ఎన్నికల తర్వాత కూడా కార్పొరేటర్లు కూడా వీటిని పట్టించుకోని కారణంగా పూర్తిగా పాడైపోయి చెత్త అంతా రోడ్డు మీదే ఉండే పరిస్థితి వచ్చిందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ రాబోయే రోజులు వర్షా కాలం కావడం వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు అధికారంలోకి వచ్చిన 4 ఏళ్ల తర్వాత అమర్ ఇప్పుడు రివ్యూల పేరుతో అభివృద్ధి కోసం మాట్లాడుతున్నారు కానీ క్షేత్ర స్థాయిలో పనులు మాత్రం జరగడం లేదని అన్నారు. గవర పాలెంలో పార్కు సెంటర్, గౌరీ సంఘం వీధి, దాసరి గడ్డ రోడ్డు, సంతోషి మాత గుడి, సంతబయలు, గంగిరావి చెట్టు, బంగ్లా వీధిలలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల ప్రసాద్, సంతోష్‌కిరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు: ఎమ్మెల్యే గొల్ల బాబురావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. శుక్రవారం మండలంలోని అడ్డరోడ్డులో ఉన్న ఎస్‌వీఎస్ డిగ్రీ కాలేజీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ చదువుతున్న సమయం నుంచే భవిష్యత్తుపై ప్రణాళికలు తీసుకొని అనుకున్న రంగాల్లో రాణించే విధంగా శిక్షణ పొందాలని సూచించారు. నియోజక వర్గంలోని నిరుద్యోగులు ఉద్యోగ కల్పన కల్పించేందుకు నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఇటువంటి జాబ్ మేళాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ఈ జాబ్ మేళాకొచ్చిన కంపెనీ ప్రతినిధులతో ఎమ్మెల్యే మాట్లాడి అర్హత కలిగిన వారిని ఎక్కువగా ఎంపిక చేయాలని సూచించారు. ఈ ఇంటర్వ్యూకు 680 మంది నిరుద్యోగులు హాజరు కాగా 254 మందిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి చాముండేశ్వరరావు, ఎస్‌విఎస్ డిగ్రీ కళాశాల కరస్పొండెంట్ రాము, మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెదఈశ్వర్‌రావు, బోండా దివాణం పాల్గొన్నారు.

చిరుధాన్యాల మొక్కలు పరిశీలన

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం నారాయణరాజుపేట గ్రామంలో అరుణకుమారి నవధాన్యాల పంటలను ఫీల్డ్ విజిట్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లచ్చన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రకాల విత్తనాలు పొలాల్లో వేయడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. ఒక్కొక్క మొక్క ఒక్కొక్క పోషక విలువలు కలిగి ఉంటుందని వివరించారు. మొక్కలు పెద్దవయిన తర్వాత పశువులకు రొట్టగా వేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంటి గోవింద, గ్రామ సర్పంచ్ సూరిబాబు, కవిత, సుదర్శన, మంగమ్మ పాల్గొన్నారు.

చంద్రయాన్ ప్రయోగాన్ని వీక్షించిన విద్యార్థులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ - 3 ప్రయోగాన్ని మాకవరపాలెం మండలం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వీక్షించారు. పాఠశాల హెచ్‌ఎం రాము విద్యార్థులు వీక్షించేందుకు వీలుగా టీవీ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు చంద్రయాన్‌3 ప్రయోగాన్ని వీక్షించారు.

యువతకు క్రికెట్ కిట్ అందజేత

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలంలో జమ్మాదేవిపేట పంచాయతీ ఓసి కాలనీ యువతకు మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయ పురెడ్డి కృష్ణ క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో యువతకు తమ గ్రామంలో పర్యటించి జనసేన సిద్ధాంతాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మాదేవిపేట జనసైనికులు పాల్గొన్నారు.

శాకాంబరి దేవిగా దారాలమ్మ తల్లి

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండలో కొలువైయున్న శ్రీశ్రీ దారాలమ్మ తల్లిని భక్తులు అనుమాలశెట్టి శ్రీను, లక్ష్మి దంపతులు, పోలవరం గ్రామానికి చెందిన వియ్యపు చిన్నా లోవ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం పలు కాయగూరలతో శాకాంబరి దేవిగా అలంకరించారు. గత కొద్ది సంవత్సరాలుగా అమ్మవారికి ఆషాడ మాషంలో కాయగూరలతో సాకాంబరి దేవిగా అలంకరించి భక్తులు దర్శించుకుంటున్నారు. దారకొండ బాలభక్త భజన బృందం వారిచే హరి భజన కార్యక్రమం జరిపించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

ట్రిపుల్ ఐటీకి నలుగురు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - కె.కోటపాడు: మండలం నుండి ట్రిపుల్ ఐటీకి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. చౌడువాడ జడ్పీ హైస్కూల్లో చదువుతున్న ఆడారి కుసుమకు పదవ తరగతిలో 560 మార్కులు సాధించడంతో ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు పొందారు. అలాగే పాత వలస హై స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులు, కురువాడ హైస్కూల్ నుండి ఒక విద్యార్థి ఎంపికైనట్లు ఎంఈఓ తెలిపారు. ట్రిబుల్ ఐటీలో ఎంపికైన విద్యార్థులను ఆయా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అభినందించారు

ట్రిపుల్ ఐటీకి కనొస్సా పాఠశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని కనొస్సా ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన వై.ప్రణవ దీప్ ప్రసాద్ ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యాడు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ సంతాన, వైస్ ప్రిన్సిపాల్ ఫిలో, పీఈటీ శ్రీను తదితరులు అభినందించారు.

జగనన్న సురక్ష పత్రాలు అందజేత

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని దార్లపూడి గ్రామంలో జగనన్న సురక్ష పథకం ధ్రువపత్రాలను పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అందజేశారు. శుక్రవారం మండలంలోని దార్లపూడి లింగరాజుపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష పథకం గ్రామ సభలు నిర్వహించారు. దార్లపూడి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలు వివరించారు. ఈ సమావేశాల్లో ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసిల్దార్ విజయకుమార్, డిప్యూటీ తహసిల్దార్ శ్యామ్, వైసీపీ మండల కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసిపి సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కోన రామారావు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో ఎర్త్ వీక్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక గవరపలెం రవీంద్ర భారతి స్కూల్‌లో వీక్ లాంగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా "ఎర్త్ వీక్"ను నిర్వహించారు. పర్యావరణ సంరక్షణ అనేది విద్యార్థి దశనుంచే అలవాటు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు రవీంద్ర భారతి స్కూల్ మెనేజ్మెంట్ తెలిపింది. 10 నుంచి 14 వరకు వరకు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ, డిబేట్ వంటి కార్యక్రమాలతో పిల్లలో అవగాహన నింపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫసర్ భాగ్యలక్ష్మి హాజరై పిల్లలకు సెమినార్ ద్వారా అనేక విషయాలు వివరించారు. ఈ మహోత్తర కార్యక్రమంలో జోనల్ ఇంఛార్జి వెంకటేష్, జీఎం రమ్య, ఎ.జీ.ఎం మూర్తి, ప్రిన్సిపాల్ జగదీష్, డిఐ గోవింద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పాల్తేరులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పాల్తేరు శివారు అంకంపేట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 కుల ధృవపత్రాలు, 120 ఆదాయ ధృవపత్రాలు, తదితర ధృవపత్రాలు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దేవవరపు సూర్యచక్రం, సర్పంచ్ గోసల కృష్ణ, ఎంపిటిసి ఇసరపు సత్యనారాయణ, గోనెల సత్తిబాబు, కొంకిపూడి రామకృష్ణ, విశ్వనాధుని బద్రినారాయణ, అనిశెట్టి వెంకటసూరి, తహశీల్దార్ కె.జయప్రకాష్, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, విఆర్‌ఓ శేషు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన తహశీల్దార్

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పాల్తేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాల్తేరు శివారు అంకంపేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను తహశీల్దార్ కె.జయప్రకాష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో రికార్డులు, విద్యార్థుల హాజరు, చదువులో విద్యార్థుల ప్రతిభ, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, తరగతి గదులు తదితర పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వంటలు సరిగ్గా వండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలను తనిఖీ చేసినట్లు తహశీల్దార్ జయప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఇసరపు సత్యనారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ గోనెల సత్తిబాబు, గోసల సత్య రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, విఆర్వో శేషు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీల్లో మత్స్యకారులకు ఉద్యోగాలు కల్పించాలి

విశాలాంధ్ర - పరవాడ: హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఫార్మా కంపెనీల్లో మత్స్యకారులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని మత్స్యకార నాయకుడు చింతకాయల ముత్యాలు తదితరులు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను కోరారు. ఈమేరకు దళాయిపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అదీప్‌రాజ్‌ను కలిసి కోర్టు ఉత్తర్వుల కాఫీని అందజేసారు. నాలుగు వారాల్లోగా ఉద్యోగాలు కల్పించవలసినదిగా కోర్టు ఉత్తర్వులిచ్చిందని ముత్యాలు వెల్లడించారు. స్పందించిన అదీప్‌రాజ్ కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి మత్స్యకారులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పైల శ్రీనివాసరావు, బోంది అచ్చిబాబు, మైలపల్లి అప్పన్న, సూరాడ ముత్యాలరావు, బోద్దపు చిన్నారావు, భాస్కర్‌రావు, బందారు కృష్ణ, కూంద్రపు కృష్ణంనాయుడు, దూడ నూకాలు, చింతకాయల దేముడు తదితరులు పాల్గొన్నారు.

దారాలమ్మ తల్లి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ శ్రీదారాలమ్మ తల్లి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాలయ ఈఓ సాంబశివరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అమ్మవారి పండుగ మూడు నెలల అనంతరం హుండీ లెక్కింపు జరిగింది. గ్రామస్తుల ఆధ్వర్యంలో దేవాదాయశాఖ అధికారులు హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.4,50,325 ఆదాయం వచ్చిందని ఈఓ సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చంద్రతేజ, దేవాదాయ పరిరక్షణ సమితి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఈశ్వరరావు, రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరి మారాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: సముద్రం ద్వారా స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు దిగుమతి చేసుకుంటుందని, దీనిని గంగవరం పోర్ట్ యాజమాన్యం ఉత్పత్తికి అంతరాయం కలిగించే విధంగా చర్యలు చేపట్టడం అత్యంత దుర్మార్గమని స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు.రామస్వామి తీవ్రంగా ఖండించారు. ఉక్కునగరం స్టీల్ సిఐటియు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇప్పటికే గంగవరం పోర్టుకు విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను పోర్ట్ నిర్మాణం కోసం ఇచ్చామని ఆనాడు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకే ఈ కార్యకలాపాలను చేస్తున్నామని ఆయన వివరించారు. ప్రధానంగా స్టీల్‌ప్లాంట్‌కు రవాణా ఖర్చులు తగ్గి స్టీల్ ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరకు అందిస్తున్నామని ఆయన అన్నారు. నేడు పోర్ట్ యాజమాన్యం తన వైఖరిని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, కె.గంగాధర్, యు.వెంకటేశ్వర్లు, మరిడయ్య, టి.పుల్లారావు, నీలకంతం, టివికె రాజు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు ప్రాబల్య ప్రాంతంలో ఎమ్మెల్యే, పీఓ ఏఎస్పీల సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - చింతపల్లి: మండల కేంద్రానికి మారుమూల పంచాయితీ, మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం అయిన బలపం పంచాయతీలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ప్రాజెక్టు అధికారి అభిషేక్, చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య లు సహా మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఆ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, ఎడతెరిపిలేని వానలో బురదమయమైన రహదారిలో కొండ కోనలు, వాగు వంకలు దాటుతూ పలు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అంటూ కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు మచ్చమ్మ, ఎంపీడీవో ఆశాజ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డివిఆర్‌ఎమ్ రాజు, డీఈ చాణిక్య, పైల స్వామి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని బలపం

విశాలాంధ్ర - చింతపల్లి: గత ప్రభుత్వాల అసమర్ధతకు సాక్ష్యం బలపం పంచాయితీ అని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బలపం పంచాయతీ మారుమూల గ్రామాలు బూరుగు బయలు, తోటల మామిడి గ్రామాలలో గురువారం ఆమె పర్యటించారు. స్థానిక సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు మచ్చమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య లతో కలసి ముఖ్య అతిథిగా హాజరైన ఆమెకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కామరాజు, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, మండల అధ్యక్షులు మోరి రవి, సచివాలయం కన్వీనర్ మోహన్, మండల కన్వీనర్ పాంగి గుణబాబు, ఎంపీటీసీలు మీనా కుమారి, మోహన్రావు, లోవరాజు, బెన్నవరం సచివాలయ కన్వీనర్ బొజ్జన్న దొర, నాయకులు తిరుపతి, సత్యనారాయణ, టి.లోవరాజు, వార్డు మెంబర్లు ఎండ్రిపల్లి కృష్ణ, పాంగి లింగారావు, పాంగి లింగేశ్వరరావు, వెంచర్ల గంగమ్మ పాల్గొన్నారు.

17న విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - మునగపాక: కోరికల సాధనకై ఈ నెల 17వ విజయవాడ ధర్నా చౌక్‌లో జరుగు మహా ధర్నాలో సహకార సంఘాల సిబ్బంది యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది యూనియన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.నాగభూషణం, జనరల్ సెక్రటరీ ఆర్.శివరామ కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు మల్ల స్వామి, రాష్ట్ర యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రొట్టెల వెంకట్రావు, జిల్లా ట్రెజరర్ ఓ.ఎనేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాల ప్రైవేటు వ్యక్తులు షేర్లు అమ్ముటకు 1964 సహకార సంఘాలు చట్టానికి చేసిన సవరణను రద్దు చేయాలని, ప్రభుత్వం వారి విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం సహకార సంఘాల సిబ్బందికి పే రివిజన్ చేయాలని, జీవో ప్రకారం ఏరియా జీతాలు ఇవ్వాలని, 2019 తర్వాత జాయిన్ అయిన సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, సహకార శాఖ ఆడిట్ నివేదికలలో సిబ్బంది తీసుకున్న జీతాలను రావలసిన పద్దుగా చూపిస్తున్నందున సదరు పద్దులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకునికి అశ్రునివాళి

విశాలాంధ్ర - పెందుర్తి: చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు బిఎస్ రావు అకాల మృతికి స్థానిక చైతన్య విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తారకేశ్వరరావు, బిఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ లక్షలాది విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్ది మరెందరో మంచి జీవితాన్నిచ్చి విద్యారంగానికి మార్గదర్శిగా సమాజానికి స్ఫూర్తి ప్రదాతిగా నిలిచిన మహనీయులు మా అందరి ఆదర్శప్రాయులు ప్రాత:స్మరణీయులు చైతన్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బి. ఎస్. రావు మృతి సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఎందరో మహానుభావులు..అందరికీ వందనాలు అన్నట్లు వారు సమాజానికి సేవ చేయడానికే అవతరిస్తారని వారిలో డాక్టర్ బి.ఎస్ రావు ఒకరు అని పేర్కొన్నారు. ఆయన ఆశయసాధనకు పాటుపడతామని బాదీతప్త హృదయంతో అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఎస్ వి గోవిందరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం ఆర్ వి శేషగిరి, ప్రైమరీ ఇన్చార్జ్ ఎస్ రాజ్యలక్ష్మి ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ టి. శోభ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - పెదబయలు: మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్.పూర్ణయ్య ఆధ్వర్యంలో పర్రెడ గ్రామ సచివాలయంలో సర్పంచ్ చెండ రవిశంకర్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వసించారు. స్థానిక జెడ్పిటిసి కూడా బొంజుబాబు, ఎంపీపీ బొండా వరహాలమ్మ పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా పౌరులకు 219 మంది పౌర సేవ పత్రములు ఉచితంగా పంపిణీ చేశారు. ఏదైనా సంక్షేమ పథకాలు అర్హత ఉండి కూడా రానట్లయితే వారందరికీ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. తహశీల్దార& కృష్ణారావ్ ఆధ్వర్యంలో గిన్నెలకోటలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 220 మందికి పౌర సేవ పత్రములు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాగేని చిన్న తల్లి అమ్మ, ఎంపీటీసీ గడుతూరి నిర్మల గంపరాయి, వైసీపీ నాయకులు గంపరాయి అజయ్ కుమార్, గందేరు జీవన్ కుమార్, ఈవోపీఆర్డి నరసింగరావు, వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దోమ పుట్టకూడదు - దోమ కుట్టకూడదు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మలేరియా సబ్- యూనిట్ పరిధిలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా మలేరియా, డెంగ్యు ఇతర కీటక జనిత వ్యాధులపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీను గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డి.దమయంతి దేవి ప్రారంభించారు. ప్రస్తుత కాలంలో మలేరియా, డెంగ్యు ఇతర కీటకజనిత వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలందరకు వ్యాదుల పట్ల అవగాహన కల్పించడానికి దోమ పుట్టకూడదు - దోమ కుట్టకూడదు అనే స్లోగన్ తో సి.హెచ్.సి. నుండి కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సి. సూపరింటెంట్ ఎల్.వినయ్ కుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్వీ. రమణ, గవర వరం పి.హెచ్.సి. వైద్యులు, సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయం వైద్య సిబ్బంది, టి.బి.యూనిట్ సభ్యులు, ఐసిటీసి సిబ్బంది పాల్గొన్నారు.

బంద్ పాటించిన ప్రైవేట్ కళాశాలలు

విశాలాంధ్ర - చోడవరం: ప్రభుత్వ జి.వో. 22 ప్రకారం ఏ.పి.హెచ్.ఆర్.ఎం.సి. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల సంపూర్ణ బంద్ నిర్వహించాయి. దీనిపై ఏ.పి. ప్రైవేట్ కళాశాల యాజమాన్య అసోసియేషన్ జనరల్ కార్యదర్శి, చోడవరం ఉషోదయ కళాశాల డైరెక్టర్ జెర్రిపోతుల రమణాజి మాట్లాడుతూ 2011లో యూనివర్సిటీ వాళ్ళు బి.ఎస్సీ ఫీజును రూ.17 వేలు నిర్ణయించగా, అధికార ప్రభుత్వం ఆ ఫీజులను 2026 వరకు రూ.15000 లు గా నిర్ణయిస్తూ జి.వో.లు చేయడం అన్యాయమన్నారు. ఏ.పి.హెచ్.ఆర్.ఎం.సి.కు ప్రాసెసింగ్ ఫీజులు సకాలంలో చెల్లించలేని ప్రైవేట్ కళాశాలలు అపరాధ రుసుం తో చెల్లించినప్పటికి, వాటిని జి.ఓ. 22 లో చేర్చకపోవడం బాధాకరమన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, జి.ఓ. 22 ఉపసంహరించుకోవల్సి0దిగా వారు విజ్ఞప్తి చేస్తూ ఒక రోజు బంద్ ను సంపూర్ణంగా పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగిస్తాం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగ పరిశ్రమగా కొనసాగిస్తామని అఖిల భారత కాంగ్రెస్ నాయకులు వేగి వెంకటేష్ స్పష్టం చేశారు. పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్న పాలెం డబ్యూ.ఆర్లో.ఎం 1-2 ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని అఖిల భారత కాంగ్రెస్ నాయుకులు వచ్చి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ వేగి వెంకటేష్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు గొంప గోవింద్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ కె.ఎస్.ఎన్.రావు, ఎన్.రామారావు, జెర్రిపోతుల ముత్యాలు, కె.పరంధామయ్య, దాసరి శ్రీనివాసరావు మాట్లాడారు.

దివ్యాంగ బాలల గుర్తింపునకు "ప్రశస్త" యాప్

విశాలాంధ్ర - రావికమతం: ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, వారి సమగ్ర వివరాలను నమోదు చేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారు రూపొందించిన 'ప్రశస్త' యాప్లో ఉపాధ్యాయులందరూ నమోదు చేయడం జరుగుతుందని మేడివాడ స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, ప్రత్యేక ఉపాధ్యాయుడు జగన్నాథ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు మన మండలంలో మేడివాడ, చినపాచిల, టి.అర్జాపురం, మట్టవానిపాలెం పాఠశాలల్లో 58 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడం జరిగిందని, 50 మంది ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈ యాప్ డౌన్లోడ్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే ఈనెల 28వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు. ఈ యాప్‌లో 21 రకాల వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తిం చేందుకు వీలుగా 64 ప్రశ్నలను పొందుపరిచారు.

గిరిజనులకు చేరువ అవడానికే పోస్టాఫీస్ సేవలు

విశాలాంధ్ర - చింతూరు: ఏజెన్సీలోని ప్రతి గిరిజన కుటుంబానికి పోస్టల్ సేవలు అందించటమే ప్రధాన లక్ష్యంగా పోస్టల్ శాఖ పని చేస్తుందని రాజమండ్రి పోస్టల్ డివిజనల్ సూపరింటెండెంట్ వి.కోమల్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు వై.రామవరం మండలంలోని డొంకరాయి గ్రామంలో సూపరింటెండెంట్ కోమల్ కుమార్ పాల్గొని అధ్యక్షత వహించారు. శుక్రవారం రామాలయంలో వన్ జన్ ధన్ అనే శీర్షికపై పోస్టాఫీస్‌లో లభించే సేవలపై గిరిజనులకు తెలియజేయడం కోసం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రమణ మాట్లాడుతూ డొంకరాయి పోస్టాఫీస్ ప్రజల్లో నమ్మ కమైన భాగస్వామిగా ఉందని ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో మహిళా సమ్మాన్ పథకం, సుకన్య పథకం వంటి పథకాలు ప్రజలకు పోస్టాఫీస్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో చింతూరు పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి ఎ.నారాయణ, సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యానాం మాజీ మంత్రి మల్లాదిని కలిసిన గోవింద్ పట్నాయక్

విశాలాంధ్ర - పెందుర్తి: యానాం టూరిజం శాఖ మాజీ మంత్రి, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు మల్లాది కృష్ణారావును, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.గోవింద్ పట్నాయక్ శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరానికి వచ్చిన కృష్ణారావుకు వైసీపీ సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ పీల ఉమారాణి, సీనియర్ నాయకులు ద్రోణంరాజు కిరణ్ తో కలిసి ఆయన విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏపీ రాజకీయాలపై వారు చర్చించినట్లు సమాచారం.

అసైన్డ్ భూములకు పట్టాలు...చారిత్రక నిర్ణయం: మంత్రి మేరుగు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలో 1954లో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను వారికే బదలాయించేలా చట్టం చేసి చారిత్రాత్మక నిర్ణయం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తీసుకున్నారని, సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో 1954లో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను వారికే బధలాయించేలా చట్టం చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని సాంఘీక సంక్షేమ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. 1977లో బిఓటి చట్టం ప్రత్యేకంగా ఈ పేదలకు సంబంధించిన భూములు అన్యాక్రాంత అవ్వకుండా ఆ పేదలకే అందాలని ఆలోచనలతో రూపొందించారని ఆ చట్టం వల్ల పేదలే నష్టపోతున్నారని వారికి ఆర్థిక ఆరోగ్య సమస్యలు వచ్చిన, పిల్లలు ఉన్న చదువు చదివించుకోవాలన్నా ఆ భూములను అమ్మే పరిస్థితి లేదని గ్రహించి ముఖ్యమంత్రి నూతననాంది పలుకుతూ 20 సంవత్సరాలు కన్నా ముందు పేదలకు ఇచ్చిన భూములన్ని వారికే చెందే విధంగా చేసి ఆ భూములపై వారికే హక్కు సంక్రమించే విధంగా ముఖ్యమంత్రి గొప్ప ఆలోచనతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఇందులో భాగంగానే సుమారు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల 21 వేల 160 మంది పేదలకు 27 లక్షల 41 వేల 698 ఎకరాల భూమి పేదలు అమ్ముకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. రాష్ట్ర విభజనకు ముందు ల్యాండ్ పర్చేజ్ స్కీంకు సంబంధించి ఎస్సీలకు, పేదలకు పొలాలు ఇచ్చి, ఆ పొలాలు భూములు బ్యాంకుల్లో తనకా పెట్టడం వల్ల ఆ భూములన్ని బ్యాంకుల్లోనే ఉన్నాయని వాటికి వడ్డీ కట్టలేక పేదలు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి, పేదలు తనకా పెట్టిన భూములను సైతం రాష్ట్ర ప్రభుత్వమే విడిపించి మళ్లీ ఆపేదలకి రిజిస్ట్రేషన్ ఖర్చులు కూడా ప్రభుత్వమే భరించి వారికే ఆ భూమి సంక్రమించే విధంగా సీఎం నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 16,123 ఎకరాలు 14023 మందికి ఇవ్వనున్నారని అన్నారు.

పూడిమడకు మత్స్యకారులకు ఇచ్చిన హామీ ఎక్కడ...?

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండలంలోని పూడిమడక మత్స్యకారులకు గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. పూడిమడక గ్రామంలో జనసేన పార్టీ జిల్లా మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు అధ్యక్షతన జరిగిన అఖిల పక్ష కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మేరుగు అరుణ అప్పల నాయుడు (వైసిపి), 12వ వార్డు పంచాయతీ మెంబర్ మెరుగు అప్పలరాజు, జనసేన యూత్ నాయకులు ఎరిపిల్లి గంటల రావు, జనసేన దళిత నాయకులు సత్తాడ బాబురావు, జనసేన యూత్ నాయకులు కోవిరి అప్పలరాజు లు మాట్లాడారు. మాట తప్పం మడం తిప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూడిమడక ఏపీఐఐసీ పైపు లైన్ నిర్వాసిత మత్స్యకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ 5లక్షలుప్యాకేజీ, ఇంటికొక ఉద్యోగమును అమలు చేయాలని, ఏపీఐఐసీ పైపులైన్ ప్యాకేజీ పంపిణీలో 2 కోట్లు 50 లక్షలు అవినీతి జరిగిందన్న ప్రభుత్వ అధికారులు ఎందుకు అవినీతిపరులపై చర్యలు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కన్నబాబు రాజు వెంటనే మా మూడేళ్ల ప్రజా ఉద్యమాన్ని, సర్పంచ్ చేవల సుహాసిని వెంకటరమణతో కుమ్మక్కై కోట్ల రూపాయలుకు అమ్మేసుకుని, ఆగిపోయిన ఏపీఐఐసీ పైపు లైన్ పనులును సర్పంచ్ చేపల సుహాసినివెంకట రమణ దగ్గర ఉండి వేయించారు. ప్రతిపక్షంలో ఉంటే ఒకలా? అధికార పక్షం లో ఉంటే మరోలా? ఎందుకు వివక్షత అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు ఏపీఐఐసీ పైపు లైన్ ఉద్యమ సమయంలో, పాదయాత్రలో అచ్యుతాపురం విచ్చేసినప్పుడు హైదరాబాదు లోటస్పాండ్ అప్పటి వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమరనాథ్, బొడ్డేడ ప్రసాద్ నాయకత్వంలో కలిసినప్పుడు, పూడిమడక గ్రామంలో జరిగిన వైయస్సార్చుబండ కార్యక్రమంనకు, జగన్ ఆదేశాల మేరకు విచ్చేసిన విజయ్ సాయి రెడ్డి అప్పటి శాసన మండలి ప్రతిపక్ష నాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును పంపించి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి 5 లక్షల ప్యాకేజీ తో పాటుగా ఇంటికొక ఉద్యోగంను అమలు చేస్తామన్న జగన్ ఇచ్చిన హామీను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ఓ వరం

విశాలాంధ్ర - మాకవరపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమం ఒక వరమని ఎంపిపి రుత్తల సత్యనారాయణ అన్నారు. మండలంలోని శెట్టిపాలెం, పాపయ్యపాలెం గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి వివిధ రకాల ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ 11 రకాల సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు, ఎంపిడిఒ అరుణశ్రీ, వైసిపి మండలాధ్యక్షులు రుత్తల వాసు, వరలక్ష్మి, పాత్రుడు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - పరవాడ: జగనన్న సురక్ష సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం రావాడ, కలపాక పంచాయతీలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి అర్హునికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. జగనన్న సురక్ష ద్వారానే ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు అవసరమైన 11రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తున్నరని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి, జడ్పిటిసి పైల సన్యాసిరాజు, సర్పంచ్ బొండా కనకారావు, తహసిల్దార్ కనకారావు, వైసీపీ నాయకులు పైల శ్రీనివాసరావు, చుక్క రామునాయుడు, కోన రామారావు, బొద్దపు చిన్నారావు, అధికారులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరదల ముందస్తు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: గోదావరి వరదలు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాయి కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల్ తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవ్వ రామయ్య రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిందటి సంవత్సరం గోదావరి వరదకు మండల ప్రజలు నెలల పాటు పడిన బాధ వర్ణనాతీతమని, ఈసారైనా తగు జాగ్రత్తలు ముందుగానే తీసుకొని వరద బాధల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. సీజనల్ వ్యాధులు దృశ్యా హెల్త్ క్యాంపులు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని, వరద సమయం లో ప్రతీ గ్రామం లో హెల్త్ క్యాంపు లు నిర్వహించాలని, ప్రభుత్వం అందించే నిత్యావసరాలను, ఇతరత్రా సామగ్రి సరఫరా కొరకు బాధ్యత తీసుకునే విధంగా ప్రతి పార్టీ నుంచి వ్యక్తులతో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఫీజుల నిర్ణయంపై పరిశీలన చేయాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు : ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫీజ్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎ.పి. హెచ్.ఇ.అర్ అండ్ ఎం.సి) నిర్ణయించిన డిగ్రీ కోర్సుల ఫీజుల కు సంబంధించి జి.ఒ.ఎంఎస్ నెంబరు 22ను రద్దుచేసి ఫీజుల నిర్ణయంపై పునః పరిశీలన చేయాలని ఆంధ్రాయూనివర్సిటీ ఏరియా ఎఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు, కె. కోటపాడు అయ్యన్న డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ డాక్టరు ఖాశీం కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కాలేజీ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ పిలుపుమేరకు శుక్రవారం ఇక్కడి అయ్యన్న డిగ్రీ కళాశాల యాజమాన్యం సంపూర్ణ బంద్ పాటించారు. ఈ సందర్భంగా డాక్టరు ఖాశీం మాట్లాడుతూ దేవరాపల్లి, చోడవరం మండలల్లో కూడా ప్రైవేట్ కాలేజీస్ బంద్ విజయవంతమైందన్నారు. ఈ బంద్ లో డాక్టరు ఖాశీంతోపాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు వద్దు...ప్రత్యామ్నాయ పంటలే ముద్దు

విశాలాంధ్ర - చింతపల్లి: గంజాయి సాగు జోలికి పోకుండా గిరిజనులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్, చింతపల్లి ఏఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్‌లు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బలపం పంచాయతీలో గిరిజనులకు వారు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గిరిజనులను సన్మార్గం వైపు పయనింపజేసేందుకు వైకాపా ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు మచ్చమ్మ, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జెడ్పీలో ముంపు సమస్యలపై చర్చ

విశాలాంధ్ర - కూనవరం: జిల్లా పరిషత్ సమావేశంలో కూనవరం జడ్పిటిసి గుజ్జ విజయ ముంపు ప్రజల సమస్యలను ప్రస్తావించారు. గతేడాది వరదలకు నష్టపోయిన వరద బాధితులకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని కానీ కొన్ని ఇళ్లకు ఆ పరిహారం పడలేదని అన్నారు. కోతులగుట్ట నుంచి ఏడుగరాళ్లపల్లి వరకు బిటి రోడ్డు మంజూరు కొరకు బోదునూరు పాలగూడెం పొట్లవాయిగూడెం గ్రామాల గిరిజన రైతులకు త్రీఫేస్ విద్యుత్ లైన్ ను మంజూరు చేయాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావుకి అందజేశారు.

కొండల మధ్య గర్భిణీ ప్రసవం

రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర -పెదబయలు: అల్లూరి సీతారామ రాజు జిల్లా పెదబయలు మండలంలో గోమంగి పంచాయతీ, బొడ్డపుట్టు గ్రామానికి చెందిన వంతల జానకమ్మ నిండు గర్భవతి పురిటి నొప్పులతో బాధపడుతుండగా రహదారి సౌకర్యం లేక కాలినడకతో ఆమెను తీసుకువెల్తుండగా మార్గ మధ్యలోనే ప్రసవించిందని భర్త పాడేరు డివిజన్ తెలుగు దేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి వద్ద వాపోయాడు. గ్రామంలో కనీసం అంబులెన్స్ బండి వెల్లే మార్గంలేక , కాలినడకే శరణ్యమని చాలామంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారని తక్షణమే రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు విశేష స్పందన

విశాలాంధ్ర - ఆనందపురం: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే నిరుద్యోగులకు ప్రభుత్వం పలు రాయితీలు ఇస్తుందని ఏపీ ఎఫ్ పి ఎస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎంఎ రహీం పేర్కొన్నారు. శుక్రవారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో పి.యం.ఎఫ్.యం.ఇ పథకం కింద ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలి అనుకుంటున్నా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పి.యం.ఎఫ్.యం.ఇ. స్కీమ్ యొక్క అన్ని వివరాలు , ప్రభుత్వము వారు ఇచ్చె రాయితీ వివరములు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో అగ్రికల్చర్ ఆఫీసర్ సంధ్య రత్నప్రభ, ఉద్యాన అధికారి సోనీ, పశువైద్య అధికారి లీలా రాణి, ఎ.సి.డి.ఆర్.డి.ఎ, నాయుడు, డి.పి.యం, డి.ఆర్.డి.ఎ. వైదేహి, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ అధికారి రమేష్, డి.ఆర్.పి. ప్రతాప్ కుమార్ ఎస్. వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో పశు విజ్ఞానబడి నిర్వహించాలి

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఖండివరం పశువైద్యశాలను పశువైద్యశాల సహాయ సంచాలకులు కె చిట్టినాయుడు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వారానికి ఒకసారి గ్రామాలలో పశువిజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించాలని పశువైద్యధికారి గణేష్ ను ఆదేశించారు.

పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఆడారి



విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58 వ వార్డు పరిధిలోగల గుల్లల పాలెం గ్రామ దేవత పోలమాంబ అమ్మవారిని ఆడారి ఆనంద్‌కుమార్ దర్శించుకున్నారు. పార్టీ నాయకుడు బర్రి సంతోష్, పలపాల రఘు,గోకోటి శ్రీను,చిప్పాల సంతోష్, వార్డ్ అధ్యక్షులు గులిగిందల కృష్ణాతో పాటు పార్టీ నాయకులు నమ్మి శ్రీను, గ్రామ పెద్దలు పలపల రఘు, పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో వెయ్యి ఎకరాలలో టాయ్ పార్క్

ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలో వెయ్యి ఎకరాలలో టాయ్ పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో సంప్రదించి త్వరలోనే దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. గాజువాక గ్రీన్ సిటీలో ఉన్న పల్స్ ఫ్లష్ బొమ్మల కంపెనీ డిస్నీ, వాల్మార్ట్, టెస్కో, హాస్బ్రో, స్పిన్ మాస్టర్ తదితర వ్యాపార సంస్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా,శాన్ ఫ్రాన్సిస్కోతో పాటు యూఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను ఎగుమతులు చేసేందుకు వీలుగా గ్లోబల్ ఈ-కామర్స్‌ను శుక్రవారం మంత్రి అమర్నాథ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల తాను శ్రీ సిటీలో పర్యటించినప్పుడు దేశంలో బొమ్మల మార్కెట్ ఉన్న ప్రాధాన్య ఏమిటో తెలిసిందని దేశవ్యాప్తంగా ఏడాదికి ఏడు నుంచి 8 లక్షల కోట్ల రూపాయల విలువైన బొమ్మల విక్రయాలు జరుగుతున్నాయని మంత్రి ఎమన్నా తెలియజేశారు. బొమ్మల తయారీలో చైనా అగ్రస్థానంలో ఉందని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్ టాయ్స్ ఎక్స్పోర్ట్ హబ్ గా మారనుందని ఆయన తెలియజేశారు. ఏపీలో టాయ్ పార్క్ ఏర్పాటు చేయడం వలన 30 నుంచి 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయనిఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో బొమ్మల ఎగుమతికి తనకెంతో ఆనందంగా ఉందని అమర్నాథ్ చెప్పారు. ఈ సందర్భంగా పల్స్ ఫ్లష్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రెసిడెంట్ అజయ్ సిన్హా మాట్లాడుతూ బొమ్మలు తయారీపై తనకు మక్కువ ఎక్కువ అని సుమారు 30 సంవత్సరాల నుంచి తాను ఈ రంగంలో దేశ, విదేశాల్లోని అనేక సంస్థలలో కీలక బాధ్యతలు పోషించానని చెప్పారు. 1995లో నోయిడాలో బొమ్మలను తయారు చేశామని అప్పట్లో దేశంలో డిస్నీ లైసెన్స్ తన సంస్థకు మాత్రమే ఉండేదని తెలిపారు. శ్రీ సిటీలో కేవలం ఐదు ఎకరాల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమలో ఎగుమతులకు అనువైన బొమ్మల తయారు చేస్తున్నామని అజయ్ సిన్హా తెలియజేశారు. ఆ తర్వాత కాకినాడలో 300 ఎకరాల్లో పల్స్ ఫ్లష్ బొమ్మల తయారీ పెద్ద ఎత్తున జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఫార్మ కంపెనీలు పెద్ద ఎత్తున రావడంతో తమ కార్యకలాపాలను విశాఖపట్నం, నగరికి మార్చుకున్నామని అజయ్ సిన్హా తెలియజేశారు.

వ్యాధులపై సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గ్రామాలలో మలేరియా . డెంగ్యూ వ్యాధులకు సంబంధించిన ఫీవర్ సర్వేలు చేయాలని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశపు హాలు నుండి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులతో సమావేశమై మాట్లాడారు. అన్ని గ్రామాలలో జ్వరములకు సంబంధించిన కేసులను గుర్తించి వారి రక్త నమూనాలు స్వీకరించి మలేరియా ఉన్న వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. ఒక్కొక్క సబ్ యూనిట్ అధికారుల పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నవి ఎన్ని కుటుంబాలు ఉన్నవి ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని ప్రతి గ్రామంలో డెంగు మలేరియా వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు సంబంధించిన పొగ చేయించాలని అన్నారు. సమావేశంలో రంపచోడవరం డి ఎల్ పి ఓ రఘువరన్, అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రామ తులసి, ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్ రాధిక, డాక్టర్ కిషోర్, మలేరియా అధికారులు నక్క వెంకటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

గ్రోయిన్లు మరమ్మతులు చేయాలి

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: తుమ్మపాల, ఉగ్గినపాలెం, తగరంపూడి గ్రోయిన్లను మరమ్మత్తు చేయకపోతే నీరు అందక పంటలు ఎలా పండుతాయాని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ప్రశ్నించారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ వైఫల్యం వల్లే పంటలకు నీరు అందడం లేదని ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు గ్రోయిన్లను టీడీపి పరిశీలించిందని, ఐనప్పటికీ మంత్రి గుడివాడలో, అధికారులలో ఎటువంటి చలనం లేదని అన్నారు. తక్షణమే గ్రోయిన్లను మరమ్మత్తులు చేయకుంటే రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత టీడీపి హయంలో ప్రతి ఏడాది గ్రోయిన్లను, ఆయకట్టలను మరమ్మతులు చేసేవారిమి అని, ఇప్పుడు వైకాపా ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి బడ్జెట్ లో ఇరిగేషన్ శాఖకు రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం దారుణం అని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ వైఫల్యం వల్ల ఇప్పటికే వందలాది ఎకరాలు బీడు భూములగా మారాయని ఆరోపించారు. రైతులకు పంట భీమా పరిహారం అందలేదని తెలిసికూడా మౌనంగా ఉండడం దారుణం అని అన్నారు. ఇటివల కశింకోటలో కౌలు రైతు ఆత్మహత్య చేసుకుంటే ఇప్పటికీ అధికారులూ వారి కుటుంబాన్ని ఆదుకొలేదని అన్నారు. వైకాపా ది రైతుల వ్యతిరేఖ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రి బాబీ, కోటిని సురేశ్, కోడి నాగేశ్వర రావు, వేగి కృష్ణా, ముచ్చి కొండల రావు, కర్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పెదబయలు: అల్లూరి జిల్లా పెదబయలు మండల కేంద్రంలో గిరిజన సంఘం మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ఆదివాసి గిరిజన సంఘం పూర్వ అధ్యక్షులు బొండా సన్నిబాబు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగని ధర్మన్నపడాల్ పాల్గొని మాట్లాడారు. అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఈనెల జూలై 28 నుండి 30 తేదీ వరకు ఆదివాసి హక్కులు చట్టాలు సాంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణకై జిల్లాస్థాయి ఆదివాసి శిక్షణ తరగతుల జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా నలుమూలల నుండి ఆదివాసి ఉద్యమకారులు 500 మంది పాల్గొని ఉన్నారు, పీసాచట్టం, 1/70 చట్టం అటవీ హక్కుల చట్టం, జీవో నెంబర్ 3 మొదలగు వాటిపై సంపూర్ణమైన అవగాహన చేపట్టి భవిష్యత్తు లో ఉద్యమం ఉధృతం చేయుటకు సన్నాహాలు జరుగుతుందన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసి హక్కుల పై రోజు రోజుకి దాడి పెంచుతుందని అన్నారు ,ఇప్పటికే ఆదివాసి గిరిజన సంఘం ఆదివాసుల హక్కుల రక్షణ సాంస్కృతి పరిరక్షణ ఆదివాసి స్వయం పాలన లక్ష్యంతో ఆదివాసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కిలో సర్బన్న, జంపరంగి సునీల్ కుమార్, బొండా గంగాధరం, పప్పుల బుజ్జిబాబు పాల్గొన్నారు.

కియా ఇండియా-1 మిలియన్

'మేక్ ఇన్ ఇండియా' ప్రొడక్షన్ యూనిట్స్ సంబరాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కియా ఇండియా, తమ సరికొత్త ఆవిష్కరణ - ద న్యూ సెల్టోస్ మొదటి యూనిట్ ను విడుదల చేసి తమ భవిష్య తయారీ సదుపాయం అనంతపురం నుండి ఒక మిలియన్ వాహనాలను పంపిణీ చేసిన చారిత్రక మైలురాయిని ఈ రోజు సంబరం జరుపుకుంది. భారతదేశంలో లభించబోయే అత్యంత అభివృద్ధి చెందిన, సురక్షితమైన, స్మార్టర్ ఎస్ యూవీలలో ఒకటైన కొత్త సెల్టోస్ ప్రొడక్షన్ ఆరంభానికి కూడా ఈ సంబరం గుర్తుగా నిలిచింది. కొత్త సెల్టోస్ ఆధునిక డిజైన్, 17 ఫీచర్స్ తో అత్యంత ఆధునికమైన లెవెల్ 2 ఏడీఏఎస్ మరియు ఎంతగానో ఎదురుచూసిన పనోరమిక్ సన్ రూఫ్ సహా 32 భద్రతా ఫీచర్స్ తో లభిస్తోంది. ఇది జులై 14, 2023 నుండి భారతదేశంలో ప్రీ-బుక్కింక్స్ కోసం అందుబాటులోకి వచ్చింది. 1 మిలియన్ వ కారును ఆరంభిస్తూ, తే- జిన్ పార్క్, మేనేజింగ్ డైరక్టర్ కియా ఇండియా మాట్లాడుతూ "ఇది మాకు, మా ఉద్యోగులు, మరియు మా ప్రయాణాన్ని మద్దతు ఇచ్చినందుకు వినియోగదారులకు అభినందనలు తెలిపారు.

రెల్లి దళితుల సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: 1989 సంవత్సరం నుండి రెల్లి దళితులు సాగు చేసి వ్యవసాయం చేసుకుంటూ బతుకున్న సుమారు 40 కుటుంబాలకు పట్టాలు, కోల్పోయిన భూమికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ గొలుగొండ మండలం గొలుగొండ (గ్రామ పంచాయతికి చెందిన అణగారిన రెల్లి జాతికి చెందిన వారు 1989లో ప్రభుత్వం 42 మందికి ఒక్కొక్కరికి ఒక ఎకరం భూమి చొప్పున ఇచ్చారని, అప్పటి నుండి సుమారు 34 సంవత్సరాల నుండి ఆ భూమి మీదనే ఆధారపడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను పోషించుకుంటున్నారన్నారు. కానీ 2019-20 సంవత్సరం నుండి సాగులో ఉన్న భూములను స్థానిక వైసిపి నాయకులు, తహశీల్దార్ వారు కనీసం వీరికి తెలియజేయకుండా జగనన్న గృహాలను కేటాయించారన్నారు. ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదన్నారు. పట్టాపాసు, పుస్తకాలు మంజూరు చేసి ప్రభుత్వం తరపున వచ్చే అన్ని సౌకర్యాలను వచ్చేలా చూసి వీరికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ కోన నారాయణరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, గొలుగొండ మండల నాయకులు వాసం వెంకటేష్, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళి, నర్సీపట్నం నాయకులు మారిశెట్టి రాజా, గూడెపు తాతబాబు, మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్, సమ్మి రమణరాజు, కొండలరావు పాల్గొన్నారు.

జల దిగ్బంధంలో అమ్మవారి ఆలయం

విశాలాంధ్ర - దేవీపట్నం: అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం పూడిపల్లి పంచాయితీ పోశమ్మగండిలో పవిత్ర గోదావరి నదీ తీరాన వేంచేసిన మాతృశ్రీ గండి పోశమ్మ ఆలయానికి గోదావరి వరద నీరు పోటెత్తటంతో అమ్మవారి ఆలయంలోకి శుక్రవారం వరదనీరు పోటెత్తింది. గోదావరి ఎగువ ప్రాంతంలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నదీ ప్రవాహం గణనీయంగా పెరిగింది. దీంతో హుటాహుటీనా ఆలయ అధికారులు ఉండీల లెక్కింపును చేపట్టారు. గోదావరికి వరదలు సంభవిస్తే వరదలు తగ్గడానికి ఇంచుమించు నాలుగు నెలలు పాటు వరద నీటిలోనే అమ్మవారి ఆలయం పూర్తిగా నీట మునిగిపోతుంది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహకాధికారి లక్ష్మీ కుమార్ మీడియాతో మాట్లాడుతూ భక్తులవ్వరు గోదావరి వరదనీరు తీసేంత వరకు ఆలయానికి రావొద్దని భక్తులకు సూచించారు.

రవీంద్ర భారతిలో ధరిత్రీ వారోత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో జనరల్ మేనేజర్ రమ్య ఆధ్వర్యంలో జూలై 10 నుండి 14 వరకు ధరిత్రీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం అటవీ శాఖ ప్రధాన అధికారి బి.రామ్ నరేష్ వారోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని పర్యావరణానికి మేలు చేకూర్చే పలు మొక్కలు నాటి మన భవిష్యత్తు మన చేతుల్లోని అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ స్వరూప మాట్లాడుతూ నేలతల్లి పచ్చగా ఉంటే ధనం వృద్ధి చెందుతుందన్నారు. మనమంతా మొక్కలను పెంచుదాం దేశాన్ని సస్యశ్యామలం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆలపించిన వృక్షో రక్షిత రక్షితః అనే గేయం, విద్యార్థులు ప్రదర్శించిన నేలమ్మ నీకు నా వందనాలు అనే నాటిక వీక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పెందుర్తి సెక్షన్ అధికారి బి.రామారావు, రవీంద్ర భారతి పాఠశాల జోనల్ ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్ పాల్గొన్నారు.

60 కిలోల గంజాయి పట్టివేత



విశాలాంధ్ర - కొయ్యూరు: ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా గంజాయి నిర్మూలనే ధ్యేయంగా ముందస్తు సమాచారంతో వాహన తనిఖీలు చేపట్టిన కొయ్యూరు పోలీసులు 60 కిలోల గంజాయితో ఐదుగురు అంతర్రాష్ట్ర గంజాయి నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. ఈ మేరకు కొయ్యూరు సిఐ స్వామినాయుడు, ఎస్సై రాజారావులు అందజేసిన వివరాల ప్రకారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా గంజాయి సాగు అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే దిశగా ముందస్తు సమాచారంతో కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు మంప ఎస్ఐలు ఏపీఎస్పీ సిబ్బందితో కలిసి కాకరపాడు గ్రామ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా అటుగా వచ్చిన కారు ఆటోలను పోలీసులు ఆపి సోదా చేయడంతో అక్రమ గంజాయి గుట్టు రట్టయింది. ఒరిస్సా నుండి అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుండి కాకరపాడు మీదుగా రాజస్థాన్ కు గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 60 కిలోల గంజాయి ఒక కారు ఆటో లక్ష 6 వేల రూపాయల నగదు ఐదు సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఇద్దరు నిందితులు రాజస్థాన్ కు చెందిన వారు కాగా ముగ్గురు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నిందితులు.

నేడు అత్యవసర వరద సమీక్ష సమావేశం

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - కూనవరం: వరదల పట్ల అప్రమత్తత ఏది..? శీర్షికన శుక్రవారం విశాలాంధ్రలో ప్రచురితమైన వార్తకు స్పందనగా చింతూరు ఐటిడిఏ పిఓ శనివారం అత్యవసర వరద సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులతో గతంలో వరదసమీక్షా సమావేశాలు ఈపాటికే రెండు మూడుసార్లు మండల స్థాయిలో జరిగేవి. స్థానికుల అనుభవాలను పరిగణలోకి తీసుకొని వరదలకు ఎక్కువ ప్రాణనష్టం ఆస్తినష్టం జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలో అధికారులు ఆ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేసేవారు. కానీ గతేడాది ఈ ఏడాది అలాంటి దాఖలాలు లేనందున ప్రజలు అధికారుల నిర్లక్ష్య ధోరణి పట్ల ఆందోళన చెందుతున్నారు.

చంద్రయాన్ - 3ను వీక్షించిన చిన్నారులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెదగంట్యాడ ట్వింకిల్ విద్యానికేతన్ నందు చంద్రయాన్ - 3 లాంచింగ్ ను స్కూల్ టెక్నో థియేటర్ నందు వీక్షించారు. చైర్మన్ఎ స్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ చంద్రయాన - 3 విజయవంతంగా గగనం లోకి దూసుకెళ్ళిందని, ఎంతో శ్రమించి ఈ చంద్రయాన్ - 3 ని నిర్మించిన్ టీం మొత్తం ను దేశ ప్రజలు కృతజ్ఞలు తెలుపుతారని ప్రిన్సిపాల్ మేడం బి శాంతి అన్నారు.

పోలీసులు ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి మండలం సీలేరులో శుక్రవారం పోలీసులు మ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక జెన్కో చెక్ పోస్టు వద్ద సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులతో ఒడిశా, తెలంగాణా రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు.